




TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

తెలంగాణ **శాసనసభ** తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 126 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 12 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-


# "బీఆర్ఎస్‌కు 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు

## పేద విద్యార్థులు చదివే స్కూళ్లకు మాత్రం తిలోదకాలు"



» సమీకృత గురుకుల పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

» విద్య, ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడేందుకు సర్కార్ కృషి

» కుల, మతాలకు అతీతంగా ముందుకెళ్తున్నామన్న సీఎం రేవంత్‌రెడ్డి

**శాసనసభ / హైదరాబాద్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ దిశలో తాము గద్దెనెక్కగానే చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం భూమిపూజ చేశారు. కులాలకు అతీతంగా అందరూ ఒకే చోటా చదువుకోవాలనే మహోన్నత ఆశయంతో ప్రభుత్వం సమీకృత గురుకులాలకు శ్రీకారం చుట్టినట్టు ముఖ్యమంత్రి వివరించారు. 28చోట్ల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు శంకుస్థాపనలు చేసినట్టు వివరించారు. ఇదే సమయంలో గత ప్రభుత్వంపై విమర్శలు సంధించిన సీఎం బీఆర్ఎస్ సర్కార్ 5 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసిందన్నారు. ఈ కారణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని చెప్పారు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదని అన్నారు.

మిగతా »»2లో

# మోదీతో చర్చలు జరిపా

## కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో



**ఢిల్లీ / శాసనసభ :** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాని మోదీతో భేటీ అయినట్లు జస్టిన్ ట్రూడో వెల్లడించారు. లావోస్‌లో జరుగుతోన్న భారత్-ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోదీతో చర్చలు జరిపారు. తదుపరి చేయాల్సిన పనులు ఉన్నాయని మెదీతో ట్రూడో చెప్పినట్లు కెనడా మీడియా వెల్లడించింది."భారత్-ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోదీతో సమావేశమై పలు అంశాలపై చర్చించా. మనం తదుపరి చేయాల్సిన పనులు ఉన్నాయని చెప్పా. వివరాల్లోకి వెళ్లను కానీ.. నేను ఎప్పుడూ చెబుతున్నట్లుగా కెనడియన్ల భద్రత, చట్టబద్ధపాలనే మా ప్రభుత్వ బాధ్యతలు. వాటిపైనే దృష్టి సారించా" అని ట్రూడో పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంలో మాట్లాడిన ట్రూడో.. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంతో తాము చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

# డీఎస్పీగా మహ్మద్ సిరాజ్



**శాసనసభ /హైదరాబాద్ :** టీ20 ప్రపంచ కప్ సాధించిన భారత జట్టులో సభ్యుడైన క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు నెలలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని సిరాజ్‌కు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తాజాగా శుక్రవారం మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ పోస్టు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ జితేందర్.. సిరాజ్‌కు డీఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. దీంతో సిరాజ్ డీఎస్పీగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహ్మద్ సిరాజ్ వెంట ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, టీజీఎంఆర్ఈఐఎస్ అధ్యక్షుడు మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ ఉన్నారు.

మిగతా »»2లో

# సమగ్ర కులగణనపై తెలంగాణ

## ప్రభుత్వం ఉత్తర్వులు

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో సమగ్ర కులగణనపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ అసెంబ్లీ ఇప్పటికే ఈ కులగణనకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, శుక్రవారం సమగ్ర కులగణనకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



2

# దెయ్యాలు వేదాలు


## వల్లించినట్టు చంద్రబాబు మాటలున్నాయన్న

# వైసీపీ మాజీ మంత్రి

**అమరావతి / శాసనసభ :** హర్యానా ఎన్నికల ఫలితాలను, ఏపీలో ఎన్నికల ఫలితాలలోపోల్చి, ఈవీఎంలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ అనుమానాలు వ్యక్తం చేస్తూ చేసిన ట్వీట్ పైన సీఎం చంద్రబాబు ఘాటుగా స్పందించారు. దీంతో చంద్రబాబును టార్గెట్ చేసి వైసీపీ మాజీ మంత్రులు, నేతలు మండిపడుతున్నారు. తాజాగా మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఎన్నికల్లో ఈవీఎంల వినియోగంపై లెక్కలేనన్ని సార్లు యూటర్న్ తీసుకున్న చంద్రబాబు ప్రజాస్వామ్యం కోసం మాట్లాడుతుండటం సిగ్గు చేటని మండిపడ్డారు.

**చంద్రబాబుకు మేరుగు నాగార్జున కౌంటర్**

చంద్రబాబు అవకాశవాద రాజకీయం చేస్తారని, బీజేపీతో కలసి ఉంటే ఓ మాట, లేకుంటే మరో మాట.. ఎన్నికల్లో గెలిస్తే ఓ మాట, ఓడితే



మరో మాట ఫిరాయించే చంద్రబాబు అంటూ అసహనం వ్యక్తం చేశారు. వైయస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన నీతులు చెప్తుంటే, ప్రజా స్వామ్యం గురించి మాట్లాడుతుంటే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన అభివర్ణించారు.

మిగతా »»2లో

## తెలంగాణకు నిధులు తేవడంలో

# కాంగ్రెస్, బీజేపీ విఫలం

2



- గోదావరి పుష్కరాలకు ఏపీకి రూ. 100 కోట్లు ఇచ్చారన్న హరీశ్
- కేంద్ర బడ్జెట్ లో ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు ఇచ్చారని వ్యాఖ్య
- తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపాటు

# దసరా వేళ

## రైతులకు మంత్రి తుమ్మల

# గుడ్ న్యూస్

**శాసనసభ / హైదరాబాద్ :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచేందుకే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శుక్రవారం ఇంటిగ్రేటెట్ పాఠశాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకున్నదని విమర్శించారు. గట్టలకు గుట్టలు తొవ్వి మట్టిని అమ్ముకున్నారని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు గంజాయికి బానిసలు అవుతున్నా పట్టించుకోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం గంజాయిపై ఉక్కుపాదం మోపుతోందని అన్నారు. త్వరలో నాగార్జునసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాగానే పంటలబీమా పథకం తీసుకొస్తామని కీలక ప్రకటన చేశారు. అంతేకాదు.



మిగతా »»2లో

## మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారనే

# ప్రచారంపై స్పందించిన పీసీసీ చీఫ్

- సురేఖను తప్పిస్తారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్న పీసీసీ చీఫ్
- నాగార్జున, అక్కినేని కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను ఆమె వెనక్కి తీసుకున్నారని వెల్లడి
- కొండా సురేఖ అలా మాట్లాడి ఉండాల్సింది కాదన్న మహేశ్ కుమార్ గౌడ్
- ఫిరోజ్‌ఖాన్‌పై మజ్లిస్ దాడి అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్న పీసీసీ చీఫ్

2





2

## రాజకీయాల్లోకి వచ్చిన

# సినీ విలన్ సాయాజీ షిండే

- సాయాజీ షిండేకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అజిత్ పవార్
- అజిత్ పవార్ పార్టీని నడిపించే విధానంపై ప్రశంసలు
- స్వార్థం లేకుండా రాజకీయాల్లోకి వచ్చానన్న సాయాజీ షిండే

# విజయ దశమి శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు, రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు, విద్యావేత్తలకు, సాహితీవేత్తలకు, కళాకారులకు, జర్నలిస్టు మిత్రులకు, ప్రజాసంఘాల నాయకులకు, ప్రతి ఒక్కరికీ "విజయ దశమి" శుభాకాంక్షలు

* విజయ దశమి సందర్భంగా నేడు (శనివారం) కార్యాలయానికి సెలవు.. కావున ఆదివారం సంచిక వెలువడదు. తిరిగి సోమవారం పునః దర్శనం యధావిధిగా ఉంటుంది.

# తెలంగాణలో మరోసారి కుటుంబ సర్వే: సమగ్ర కుల గణనపై ఉత్తర్వులు



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణనపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయనున్నట్లు జీవోలో పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వే చేయనున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు.కాగా, సర్వే బాధ్యతను ప్రణాళిక శాఖకు అప్పగించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ నియమించింది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కమిషన్ చీఫ్‌గా ప్రభుత్వం నియమించింది. ఉపకులాల వారీగా ఎస్సీల వెనకబాటుతనాన్ని కమిషన్ అధ్యయనం చేయనుంది. 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్‌కు ప్రభుత్వం సూచించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన విషయం తెలిసిందే.ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై జీవో జారీ తెలంగాణలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. పంచాయతీ, మున్సిపల్, వార్డు స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో వెల్లడించారు. గ్రామస్థాయిలో సర్పంచి లేదా ప్రత్యేక అధికారి, కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ ఛైర్మన్‌గా మున్సిపాలిటీ స్థాయిలో కమిటీని ఏర్పాటు చేయనున్నారు. పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్‌గా ఉంటారని జీవోలో ప్రభుత్వం తెలిపింది.ఇద్దరు ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులు, ముగ్గురు స్థానికులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనసాగనున్న ఈ కమిటీలు.. లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తాయి.శనివారం నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. కమిటీల కోసం పేర్లు పంపాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషర్లను ప్రభుత్వం ఆదేశించింది.

( మొదటి పేజీ తరువాయి )

## సమగ్ర కులగణనపై తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు



ఈ సర్వేను ఇంటింటి కుటుంబాల రిజిస్ట్రేషన్ ద్వారా నిర్వహించనున్నట్లు జీవో విడుదల చేసింది. ఈ సర్వేను ప్రణాళికశాఖకు అప్పగిస్తూ, ముఖ్య కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సర్వేను 60 రోజుల్లో పూర్తి చేయాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.సమగ్ర కులగణన ద్వారా రాష్ట్రంలో నివసిస్తున్న ప్రజల వాస్తవ స్థితిగతులు, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించడం ముఖ్య ఉద్దేశం. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి ఈ కులగణన కీలకమైనది. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అవకాశాలను రూపొందించుకోనున్నది. తద్వారా, కులగణన ద్వారా సమాజంలోని అందరికీ సమానమైన అభివృద్ధిని అందించడానికి ముఖ్యమైన దిశగా అడుగు వేయబడింది. ఈ కులగణన ముఖ్యంగా న్యాయమైన విధానం ద్వారా సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలకు నిధులను కేటాయించడానికి ఉపయోగపడనుంది, ఇది రాష్ట్రంలోని పేద వర్గాలకు మరియు పునరావాస పథకాలకు మరింత సహాయపడుతుంది.

## "బీఆర్ఎస్‌కు 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు - పేద విద్యార్థులు చదివే స్కూళ్లకు మాత్రం తిలోదకాలు"



పేద విద్యార్థులు చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదని, బీఆర్ఎస్‌కు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారని ధ్వజమెత్తారు. బడుగు,బలహీన వర్గాలు ప్రశ్నిస్తారనే విద్యావ్యవస్థను నాటి సర్కార్ నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో రూ.150 కోట్ల వ్యయం : వందల కోట్లు ఖర్చు చేసి ప్రగతిభవన్, ఫామ్‌హౌజ్‌లు కట్టుకున్నారన్న ఆయన, పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ స్కూళ్లను మాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. రెసిడెన్సియల్ పాఠశాలల ఏర్పాటు ఆలోచన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుదన్న రేవంత్, గురుకులాల్లో చదివిన చాలామంది ఐఏఎస్‌లు, ఏపీఎస్‌లు అయినట్టు గుర్తుచేశారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. అందుకే గురుకులాలకు సరైన భవనాలు, మౌలిక వసతులు కల్పించే ఉద్దేశంతో ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో రూ.150 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్టు ముఖ్యమంత్రి వివరించారు."పేదలకు విద్యను దూరం చేయాలనే కుట్రతో దాదాపు ఐదు వేల పాఠశాలలను నాటి సర్కార్ మూతవేసింది. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవటంతో టీచర్లలో అపనమ్మకం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21 వేల మంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చి ఒక నమ్మకం కలిగించింది. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఏ గురుకుల పాఠశాలలకు సరైన భవనాలు, మౌలిక వసతులు లేవు. విద్యావ్యవస్థలోని లోటుపాట్లను సరిచేస్తూ అందులో భాగంగానే ఇవాళ ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు నాంది పలికాం.

## దసరా వేళ రైతులకు మంత్రి తుమ్మల గుడ్ న్యూస్



. త్వరతో రైతుబీమాతో పాటు సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలు అందిస్తామని దసరా వేళ రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. రైతు రుణమాఫీ కానీ రైతుల కోసం మరో రూ.13 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైనా రుణమాఫీ వర్తించని రైతులకు ఈ నిధులు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. రైతుల సంక్షేమ కోసం బడ్జెట్‌లో రూ.50వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. రూ.18 వేల కోట్లతో ఇప్పటికే రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు. మరో రూ.13 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేయాల్సి ఉందని.. వాటిని కూడా త్వరలోనే మాఫీ చేస్తామని తుమ్మల స్పష్టం చేశారు.


# కేంద్ర మంత్రితో కలిసి దాండియా వీక్షించిన రాష్ట్ర మంత్రి పొన్నం



శాసనసభ / హైదరాబాద్ : దకేంద్ర మంత్రి బండి సంజయ్, తాను వేర్వేరు పార్టీలో ఉన్నప్పటికీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మాత్రం రాజీలేకుండా పనిచేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని పొన్నం ప్రభాకర్ కరీంనగర్ లోని మహాశక్తి ఆలయానికి విచ్చేశారు. ఆలయ నిర్వాహకులు పొన్నంకు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం సంజయ్ తో కలిసి ఆలయ ఆవరణలో నిర్వహించిన దాండియా కార్యక్రమాలను తిలకించారు. అంతకుముందు పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే ఐంద్ర మంత్రి మా సొదరుడు బండి సంజయ్ నాయకత్వంలో మహాశక్తి ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి రాజకీయాల నుండి నేను, బండి సంజయ్ క్రియాశీలకంగా పనిచేస్తూ ఈరోజు నేను రాష్ట్ర మంత్రిగా, బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఎదిగామన్నారు. రాజకీయాలు వేరు అని, మేం వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పటికీ కరీంనగర్ అభివృద్ధి విషయంలో మాత్రం రాజీ లేకుండా కలిసి పనిచేస్తామన్నారు. గత 30 ఏళ్లుగా రాజకీయాల్లో శ్రమ పడి ప్రజల కోసం పనిచేస్తున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఉంటూ అమ్మవారి ఆశీస్సులతో కేంద్ర స్థాయిలో బండి సంజయ్, రాష్ట్ర స్థాయిలో నేను జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకొచ్చేందుకు క్రుషి చేస్తామన్నారు. అమ్మవారి దయతో ప్రజలకు మరిన్ని సేవలు చేస్తామన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

# దెయ్యాలు వేదాలు వల్లించినట్టు చంద్రబాబు మాటలున్నాయన్న వైసీపీ మాజీ మంత్రి



ఈవీఎంలపై అనేక అనుమానాలున్నాయి 2014 ఎన్నికల తర్వాత చాలా పార్టీలు, మేధావులతో పాటు, ప్రజల్లో కూడా ఈవీఎంలపై అనేక సందేహాలు వచ్చాయని పేర్కొన్న మేరుగు నాగార్జున, వాటికి హేతుబద్ధతతో సమాధానం చెప్పాల్సిన వ్యవస్థలు మౌనంగా ఉండటం బాధాకరమని అన్నారు. అందుకే ప్రజల్లో వచ్చిన అనుమానాలు తీర్చడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థల మీద గౌరవం, విశ్వాసం పెంచడానికి తమ పార్టీ ప్రయత్నిస్తోందని అన్నారు.హర్యానాలోనూ ఆశ్చర్యకర ఫలితాలుఆ క్రమంలోనే తాము ప్రకాశం, విజయనగరం జిల్లాల్లో వీవీప్యాట్‌ల లెక్కింపు కోరామన్నారు. ఎన్నికలు జరిగి నెలలు గడిచినా, ఆయా జిల్లాల్లో కొన్ని ఈవీఎంలు ఫుల్ ఛార్జింగ్‌తో ఉండడం, పోలింగ్ ఓట్లు, కౌంటింగ్ ఓట్ల మధ్య వ్యత్యాసాలు అనుమానాలు మరింత బలపడేలా చేశాయని మేరుగు నాగార్జున వెల్లడించారు. తాజాగా ఏపీలో వచ్చిన విధంగానే హర్యానాలోనూ ఆశ్చర్యానికి గురి చేసేలా ఎన్నికల ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు.జగన్ ట్వీట్ లో తప్పేంటి ఆ ఫలితాలపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు ప్రస్తావించారు. అందుకే హర్యానా ఎన్నికల ఫలితాలకు, ఇక్కడ మన రాష్ట్ర ఎన్నికల ఫలితాలకు తేడా లేదని, అక్కడా అవే అనుమానాలు ఉన్నాయని జగన్ ట్వీట్ చేశారని తెలిపారు. బ్యాలెట్ విధానంలో ఎన్నికలు జరిగితేనే, ప్రజాస్వామ్యం విరాజిల్లుతుందని జగన్ పేర్కొన్నారని మాజీమంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు.ఈసీపై బలపడుతున్న అనుమానాలు మన రాష్ట్రంలో పోలైన ఓట్ల ప్రకారం చూస్తే.. ఎంపీ సీట్లలో 14 కూటమికి, 11 వైయస్సార్‌సీపీకి రావాలని ఎన్‌డీఆర్ సంస్థ ఏకంగా ఈసీకి నివేదికను పంపిందని ఆయన వెల్లడించారు. ఇంత స్పష్టమైన ఆధారాలతో, సాంకేతిక అంశాలతో నివేదించినా సరే, ఎన్నికల సంఘం నోరు మెదపటం లేదన్నారు. ఇదే అనుమానాలకు కారణం అన్నారు . ఈ చర్యలన్నీ ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఉన్న నమ్మకాలను వమ్ము చేస్తాయని నాగార్జున పేర్కొన్నారు. చంద్రబాబు తీరుపైనా నిప్పులు చెరిగారు.

# డీఎస్పీగా మహ్మద్ సిరాజ్



కాగా, అంతర్జాతీయ క్రికెట్‌లో భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సీఎం రేవంత్ అభినందించారు. టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిరాజ్‌ను సీఎం ఘనంగా సన్మానించారు. సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడిగా పేరు సంపాధించాడని సీఎం రేవంత్ కొనియాడారు. టీమిండియాలో ఏడేళ్లు సేవలు అందిస్తుండటమేగాక, ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టీమిండియా గెలుపు బృందంలో సిరాజ్ ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన సిరాజ్‌కు హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిరాజ్‌ను సన్మానించడంతోపాటు నజరానాలను ప్రకటించింది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి మహమ్మద్ సిరాజ్ తన ప్రగాఢమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్, ఫహీముద్దీన్ ఖురేషీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా క్రీడాకారుల అభివృద్ధికి స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనే దార్శనికతను ప్రస్తావిస్తూ క్రీడలను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రికి ఉన్న అంకితభావాన్ని ప్రస్తావించారు.ముఖ్యమంత్రి రేవంత్ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సదుపాయాలను ఏకీకృతం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను కూడా వారు గుర్తించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ స్థాపనకు సంబంధించిన పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు.

# మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారనే ప్రచారంపై స్పందించిన పీసీసీ చీఫ్



నాగచైతన్య, సమంత, నాగార్జునపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తారనే ప్రచారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ నుంచి సురేఖను తప్పిస్తారని ప్రచారం సాగుతోందని, కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అక్కినేని నాగార్జున, ఆయన కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను సురేఖ వెనక్కి తీసుకున్నారని గుర్తు చేశారు. కాబట్టి ఆ వివాదం ఆ రోజే ముగిసిందని అన్నారు.గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ అంశంపై అధిష్ఠానం కూడా వివరణ కోరలేదన్నారు. నాగార్జున కుటుంబంపై మంత్రి ఉద్దేశపూర్వకంగా మాట్లాడలేదన్నారు. కేటీఆర్ కారణంగానే సురేఖ అలాంటి మాటలు మాట్లాడవలసి వచ్చిందన్నారు. అయినప్పటికీ ఆమె అలా మాట్లాడి ఉండాల్సింది కాదన్నారు. ఈ అంశంలో నాగార్జున కూడా కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. ఈ కేసు విచారణ అనంతరం కోర్టు ఏం చెబుతుందో చూద్దామని వ్యాఖ్యానించారు.ఫిరోజ్‌ఖాన్‌పై మజ్లిస్ దాడి ఘటనపై స్పందించిన పీసీసీ చీఫ్ కాంగ్రెస్ పార్టీ నేత ఫిరోజ్ ఖాన్‌పై మజ్లిస్ దాడి ఘటనపై కూడా మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మజ్లిస్‌తో స్నేహం వేరు, శాంతిభద్రతలు వేరు అన్నారు. ఈ దాడి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. దాడుల విషయంలో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఇతర పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కొంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతాయన్నారు.దీపావళి లోపు రెండో విడత కార్పోరేషన్ పదవులు కేటాయిస్తామన్నారు. భవిష్యత్ తరాల కోసమే హైడ్రాను ఏర్పాటు చేశామని చెప్పారు. మూసీ అభివృద్ధికి రూ.1.50 లక్షల కోట్లు కేటాయించినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. అలా అని తాము ఎక్కడా ప్రకటన చేయలేదన్నారు.

## పున్నమి ఘాట్‌లో నారీ శక్తి విజయోత్సవ కార్యక్రమం..

# హాజరైన నారా భువనేశ్వరి, బ్రాహ్మణి



అమరావతి / శాసనసభ : విజయవాడ పున్నమి ఘాట్‌లో నారీ శక్తి విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పలువురు మహిళా ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి హాజరయ్యారు. ఆమెతో పాటు.. ఈ కార్యక్రమంలో నారా బ్రాహ్మణి, మంత్రులు అనిత, సవిత, కందుల దుర్గేష్ పాల్గొన్నారు. పలువురు అఖిల భారత సర్వీసు అధికారుల సతీమణులు, వివిధ రంగాల మహిళా ప్రముఖులు, మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నారీ శక్తి విజయోత్సవ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మరోవైపు.. విద్యుత్ కాంతులతో విజయవాడ పున్నమీ ఘాట్ శోభాయమానంగా ఉంది. దసరా పండుగ విశిష్టత చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. దసరా పండుగను తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తారు.. పండుగ చేసుకోవడమంటే సంస్కృతి, సంప్రదాయాలను పాటించడమేనని అన్నారు. ప్రతి పండుగకూ ఓ ప్రత్యేకత ఉంటుంది.. స్త్రీ శక్తిని తెలియచెప్పేదే దసరా పండుగ అని తెలిపారు. టెక్నాలజీ యుగంలో ఆడబిడ్డల విజయాలు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి.. మహిళలు అంతరిక్షాలకు వెళ్తున్నారు.. రాజకీయాల్లో రాణిస్తున్నారని అన్నారు. దేశానికి ఓ గిరిజన మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతిగా ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయం.. మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నా.. ఇప్పటికీ మహిళలపై చిన్న చూపు ఉందని పేర్కొన్నారు. కొన్ని అపోహలు, అలవాట్ల వల్ల మహిళా శక్తిని పూర్తిగా సమాజం ఉపయోగించుకోవడం లేదు.. మహిళా సాధికారత అనేది జరగాలని భువనేశ్వరి తెలిపారు. మహిళలు బాగుంటే కుటుంబం బాగుంటుంది.. కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుంది.. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. ఆడబిడ్డల కోసం తిరుపతిలో తొలి మహిళా యూనివర్శిటీని ప్రారంభించింది అన్న ఎన్టీఆర్.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను తమ కాళ్లపై నిలబడేలా చంద్రబాబు కృషి చేశారన్నారు. మహిళలు ఏదైనా చేయగలరు.. ఎస్ వియ్ కెన్ డూ ఇట్ అని వ్యాఖ్యానించారు.హెరిటేజ్ నేను నడపగలనా అని తనకు అనుమానం కలిగిందని భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు నాయుడు తనను ప్రోత్సహించారు.. హెరిటేజ్‌లో అనేక సవాళ్లను ఎదుర్కొన్నాను.. కానీ తాను చేయగలనా అని మనస్థైర్యంతో ముందుకు సాగానని చెప్పారు. మహిళలు యొక్క శక్తిని వారు గ్రహించాలి.. ప్రతి ఒక్క సామాన్య స్త్రీ తనకు ఇన్స్పిరేషన్ అని అన్నారు. పాలు అమ్మే రైతు నుండి వ్యాపారం చేసే మహిళ వరకు ప్రతి మహిళ తనకు ఇన్స్పిరేషన్ అని చెప్పారు. చేనేత కార్మికులు వారు చేసే చేనేత హస్తకళ నైపుణ్యం ఎంతో గొప్పది.. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలని కోరుకుంటున్నాను.. రాజకీయ ప్రముఖులు సినీ ప్రముఖులు అందరూ చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. వారంలో ఒక్కసారైనా చేనేత వస్త్రాలను ధరించాలని నారా భువనేశ్వరి తెలిపారు.

# రేవంత్ రెడ్డి గారూ.. ఆ పిల్లలు ఇక గొర్రెలు, బర్రెలు కాయకపోతే ఏం చేస్తారు..?



శాసనసభ/ హైదరాబాద్ : అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ధ్వజమెత్తారు. సీఎం తన పట్ల మాట్లాడిన మాటలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆర్ఎస్పీ ఎక్స్ వేదికగా స్పందించారు.రేవంత్ రెడ్డి గారూ.. మీరు ఈ రోజు కొందుర్గులో మాట్లాడిన మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. కేసీఆర్ గారు ఎస్సీ, ఎస్టీలను గొర్రెలకు బర్రెలకు పరిమితం చేసిండ్రని మీరు నింద వేయడం గురించి రేపు అన్ని వివరాలతో మీడియాతో మాట్లాడుతా గాని ముందు మీ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల నుండి ముగ్గురు సాఫ్ట్ బాల్ క్రీడాకారులు తైవాన్ ఇంటర్నేషనల్ టోర్నీకి సెలక్టు అయిండ్రంట, వాళ్ల చార్జీలకు ఐదు లక్షల రూపాయలు కూడా ఇస్తలేరంట మీ అధికారులు..! ఆ పిల్లలు ఇక గొర్రెలు బర్రెలు కాయకపోతే ఏం చేస్తరు??? కేసీఆర్ గారి టైంలో అయితే ఇలాంటి ప్రతిభావంతులైన బిడ్డలకు క్షణాల్లో లక్షల్లో డబ్బులు పడేవి. దానికి నేనే ప్రత్యక్ష సాక్షిని అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వివరణ ఇచ్చారు.

# తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానముంది



శాసనసభ / హైదరాబాద్ : రాష్ట్ర ప్రజలకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని చెడు మీద నిత్య పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందని కేసీఆర్ తెలిపారు.దసరా నాడు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి, షమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం, గొప్ప భారతీయ సాంస్కృతిక ఆచారమని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానమున్నదని అన్నారు. అలాయ్ బలాయి తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం ఫరిడ విల్లుతుందని కేసీఆర్ అన్నారు.ప్రజలు తాము నిర్వర్తించే వృత్తులకు సంబంధించిన ఉత్పత్తి పరికరాలను, వినియోగించే వాహనాలను ఆయుధ పూజ చేసి గౌరవించుకునే గొప్ప సంప్రదాయం దసరా ప్రత్యేకతగా కేసీఆర్ పేర్కొన్నారు. పాలపిట్టను రాష్ట్ర పక్షిగా, జమ్మి చెట్టు ను రాష్ట్ర వృక్షంగా గుర్తించడం తో పాటు దసరా పండుగ విశిష్టతను చాటే దిశగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో పలు కార్యక్రమాలు చేపట్టిందని కేసీఆర్ గుర్తుచేశారు. తాము ఎంచుకున్న సమున్నత లక్ష్యాలను చేరుకుని విజయం సాధించేలా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని దసరా సందర్భంగా కేసీఆర్ ప్రార్థించారు.

# ఉప్పల్‌లో మ్యాచ్..

## స్టేడియం వద్ద భారీ బందోబస్తు




**శాసనసభ / హైదరాబాద్ :** భారత్-బంగ్లాదేశ్ మధ్య మూడో టీ20 మ్యాచ్ జరుగనుంది. ఇప్పటికే రెండు టీ20ల్లో గెలిచి ఆధిక్యంలో ఉన్న టీమిండియా.. మూడో టీ20 మ్యాచ్‌కు సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని భారత్ భావిస్తోంది. మరోవైపు.. ఈ మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని బంగ్లాదేశ్ చూస్తోంది. ఈ క్రమంలో.. ఇరు జట్ల సభ్యులు నిన్న (గురువారం) హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ రోజు ఉప్పల్ స్టేడియంలో రెండు టీమ్‌లు ప్రాక్టీస్ చేస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరగనున్న భారత్-బంగ్లా మూడో టీ20 మ్యాచ్ కోసం.. పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు. 250 మంది సెక్యూరిటీ వింగ్, 400 మంది ట్రాఫిక్ సిబ్బంది బందోబస్తు ఉన్నారు. అలాగే.. 1,662 మంది లా అండ్ ఆర్డర్, 14 ప్లాటూన్ల టీఎస్ఎస్పీ, 6 ప్లాటూన్ల సాయుధ దళాలు బందోబస్తు ఉన్నారు. అంతేకాకుండా.. 10 వజ్రా వెహికిల్స్, 2 ఆక్టోపస్ బృందాలు, 10 మౌంటెడ్ పోలీసులతో భద్రత కట్టుదిట్టంగా ఉంది. ఎస్బీ, సీసీఎస్ సిబ్బంది, ఎస్వోటీ, 2 ఫైర్ టెండర్లతో బందోబస్తు పకడ్బందీగా ఉన్నారు. మొత్తం 2,600 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని రాచకొండ సీపీ తెలిపారు. 300 సీసీ కెమెరాలతో పాటు బాంబ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశామని సీపీ పేర్కొన్నారు.

### పండుగ ప్రయాణం వామ్మో మరీ

# ఇంత ఖరీదా?

**శాసనసభ / హైదరాబాద్ :** దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లేందుకు సిద్ధమైన ప్రయాణికుల నుంచి కొన్ని ప్రైవేటు ట్రావెల్స్ ఎడాపెడా దోచేస్తున్నాయి. సాధారణ ఛార్జీల స్థానంలో ఒక్కసారిగా రేట్లు పెంచేశాయి. ట్రాఫిక్ ఎక్కువగా ఉందని, అన్ని బస్సుల్లో సీట్లు నిండిపోయాయని, కొన్ని సీట్లే




మిగిలాయంటూ ప్రయాణికుల నుంచి వాటికి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. రైళ్లలో బెర్తులు ఖాళీ లేకపోవడం, ఆర్టీసీ బస్సుల్లో సీట్లు లిమిటెడ్‌గా ఉండటంతో ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయించడం తప్ప మరో మార్గం లేదు. సొమ్ము చేసుకుంటున్న ప్రైవేటు ట్రావెల్స్ : శనివారం దసరా పండుగ, ఆదివారం సెలవుదినం కావడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు గురు, శుక్రవారాల్లోనే సొంతూర్లకు బయల్దేరుతున్నారు. ఇదే అదనుగా భావించి ఈ రెండు రోజుల్లోనే ట్రావెల్స్ సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో 1,200 వరకు ట్రావెల్స్ బస్సులు ఉండగా, పేరున్న ప్రముఖ ప్రైవేటు సంస్థలే ఛార్జీల బాదుడులో పోటీ పడుతున్నాయి. సాధారణ రోజుల కంటే ఈ రెండు రోజుల్లో ఏసీ బస్సుల్లో సగటున ఒక్కో సీటుకు రూ.వెయ్యి, నాన్ ఏసీ బస్సుల్లో రూ.700 వరకు అదనంగా దండుకుంటున్నాయి. విజయవాడ నుంచి విశాఖపట్నానికి పలు ప్రైవేటు ట్రావెల్స్ ఏసీ బస్సుల్లో ఒక్కో బెర్త్‌కు రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు ఛార్జీలను వసూలు చేస్తున్నారు. విజయవాడ నుంచి కాకినాడకు 1,500 రూపాయల నుంచి రూ.2 వేలు తీసుకుంటున్నారు. విజయవాడ నుంచి విశాఖపట్నానికి ఆర్టీసీ ఏసీ ఇంద్ర సర్వీసులో సీటుకు రూ.905, అమరావతిలో రూ.1,120 కాగా, నాన్ ఏసీ సూపర్ లగ్జరీలో 704 రూపాయలు మాత్రమే. ప్రైవేటు ట్రావెల్స్‌తో పోల్చినప్పుడు ఈ రేట్లు తక్కువే అయినప్పటికీ, అనేక బస్సుల్లో ఒకట్రెండు సీట్లే ఖాళీగా కనిపిస్తున్నాయి. దీంతో కుటుంబ సమేతంగా ఊళ్లకు వెళ్లేవారు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయించక తప్పడం లేదు. విజయవాడ నుంచి ఉత్తరాంధ్ర, నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాల్లోని ముఖ్య పట్టణాలకు వెళ్లే సర్వీసుల్లో ఛార్జీల మోత అధికంగా ఉంది. తిరుగు ప్రయాణంలో రెండింతల వడ్డన : దసరా పండుగ సెలవులు ఆదివారంతో ముగుస్తుండగా, అనేక విద్యాసంస్థలు సోమవారమే తిరిగి తెరుచుకోనున్నాయి. తిరుగు ప్రయాణమయ్యే ప్రయాణికుల అవసరాన్ని సొమ్ము చేసుకునేలా ఆదివారం సాయంత్రం నుంచి బయల్దేరే సర్వీసులకు అత్యంత డిమాండ్ సృష్టించారు.

# బియ్యం కుతకుత.. నూనె సలసల

### - పండగల ముందు ధరలు పైపైకి
### - ధరల దడతో విలవిలలాడుతున్న సామాన్యులు

**శాసనసభ / హైదరాబాద్ :** తెలుగిళ్లలో పెద్ద పండగలు దసరా, దీపావళి, సంక్రాంతి వరుసగా రాబోతున్నాయి. సరిగ్గా ఈ సమ యంలోనే నూనెలు, పప్పులు, బియ్యం ధరలు అమాంతం పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పండగలు అంటేనే చకినాలు, గారెలు, బూరెలు, అరిసెలు చేసుకోవడం ఆనవాయితీ. నగరాల్లో ఉండేవారు కూడా సెలవుల్లో ఇంటికి వస్తారు. వాళ్లకు ఇష్టమైనవి చేసి పెట్టాలని ఉంటుంది. నూనె సెగలతో కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. నూనె ధర చేజారుతోంది. బియ్యం ఉడక నంటోంది. పప్పు బద్దకిస్తోంది. కొన్నాళ్లుగా పెరుగుతున్న నిత్యావసర ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు బేజారవుతున్నాయి. ప్రతినెలా నిర్వహణ ఖర్చులు భారంగా మారుతున్నాయి. ఇంటి పెద్ద కుటుంబాన్ని వెళ్లదీసేందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది. కొన్నాళ్లుగా పెరుగుతున్న ధరలతో షాక్‌కు గురవుతున్నారు.

**అమాంతం పెరిగిన ధరలు..**

వంటనూనెల ధరలకు రెక్కలొచ్చాయి. 20రోజుల వ్యవధిలోనే 20శాతానికి పైగా పెరిగాయి. సన్‌ఫ్లవర్, రైస్‌బ్రాన్, పల్లినూనె కొనలేని పరిస్థితి. ప్రతినెలా సగటున 5కిలోలు వినియోగించగా, ఇప్పుడు 3కిలోలకు తగ్గించేం దుకు చూస్తున్నామని సామాన్య ప్రజలు అంటున్నారు. పండు గల సీజన్‌లో పిండి వంటలకు నూనె వినియోగం తప్ప నిసరి కావడంతో ఏం చేయాలన్న మీమాంసలో పడిపో తున్నారు. గత ఏడాది నూనెధరలు కిలోకు రూ.110 ఉండగా, ప్రస్తుతం పెరిగిన ధరలతో రూ.135కి చేరింది. పామాయిల్ గతంలో 95ఉండగా ఇప్పుడు 125కి చేరింది. పొద్దుతిరుగుడు నూనె 113నుంచి 135కు పెరిగింది. పల్లినూనె 150కి చేరింది. రైస్‌బ్రాన్ 120నుంచి 135కు పలుకుతోంది. పెరిగినకారణంగా దసరా, దీపావళి పండు గలు ఎలా చేసుకునేదని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు.



**దడ పుట్టిస్తోన్న బియ్యం..**

పెరుగుతున్న బియ్యం ధరలు దడ పుట్టిస్తున్నాయి. క్వింటాకు రూ.500 నుంచి వేయి వరకు పెరిగాయి. నెల వ్యవధిలో పెరుగుదల ప్రభావం చూపింది. ఐదుగురు ఉండే ఇంట్లో నెలకు కనీసం 40నుంచి 50కిలోల బియ్యం వాడుతారు. పాత సన్నబియ్యం ధరలు భారీగా పెరగడంతో దొడ్డు రకం వైపు మళ్లుతున్నారు. సన్నబియ్యం ధరలు గతేడాది క్వింటాకు రూ.5500 ఉండగా ఇప్పుడు పెరిగిన ధరలతో రూ.7000లకుపైగా చేరింది. దీంతో పేద, సామాన్యజనం సన్నబియ్యం కొందామంటేనే భయం పుట్టి స్తోంది. దీంతో పండుగ ఎలా చేసుకునేదని వాపోతు న్నారు. పండుగల వేళ నూనె వాడకం అధికంగా ఉండ టంతో పెరిగిన ధరల కారణంగా ఏం చేసు కునేదని వాపోతున్నారు. దీనికితోడు కూరగాయల ధరలు కూడా అమాం తం పెరగడంతో సామాన్యులపై తీవ్రప్రభావం చూపుతోంది.

**ధరలు అదుపులోకి తేవాలి..**

పెరిగిన నూనె, బియ్యం ధరలను అదుపులోకి తేవాలి. పండుగల వేళ ధరలు అమాంతం పెరగడంతో పేదప్రజలపై ప్రభావం చూపుతోంది. వీటికి తోడు కూరగాయల ధరలు కూడా పెరగడంతో పండగలు చేసుకోలేని స్థితిలో ఉన్నాం. ప్రభుత్వం పెరిగిన ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

# దసరా వేళ మందుబాబులకు బిగ్ షాక్

## - రెండు రోజుల పాటు వైన్స్ బంద్

**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా దసరా సంబురాల వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. గతరాత్రి సద్దుల బతుకమ్మ పూలపండుగ సందడిగా సాగగా, శనివారం విజయ దశమి ఘనంగా జరగనుంది. రాష్ట్రంలో దసరా పండుగ అంటే కచ్చితంగా మందు, మాసం ఉండాల్సిందే. సుక్క లేనిదే వేడుకకు కిక్కు ఉండదు. కానీ ఆ జిల్లాలో పోలీస్, ఎక్సైజ్ శాఖా అధికారులు వారికి కిక్కు దించే సమాచారం అందించారు. దసరా పండుగను పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలో 2 రోజులు మద్యం దుకాణాలు మూసివేయాలని జిల్లా పోలీస్, ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. భైంసాలో దుర్గాదేవి నిమజ్జనం, రావణ దహనం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నుంచి 14 వ తేదీ ఉదయం వరకు మద్యం దుకాణాలు బంద్ చేయాలని కలెక్టర్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. గత వినాయక నవరాత్రి ఉత్సవాల్లో తలెత్తిన అవాంఛనీయ ఘటనలను దృష్టిలో ఉంచుకొని మద్యం దుకాణాలు మూసివేస్తున్నట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో ఎటువంటి ఘటనలు చోటు చేసుకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు, శాంతి భద్రతల పరిరక్షణకై ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. "దసరా అమ్మవారు నిమజ్జనం, రావణ దహనం కార్యక్రమాల నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో వైన్ షాప్స్ అన్నీ బంద్ చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే భైంసా పట్టణంలో రేపు ధర్మచక్రపరివర్తన



నిమజ్జనం, ఆదివారం అమ్మవారి నిమజ్జనం ఉంది. అక్కడ కూడా రెండు రోజుల పాటు వైన్స్ బంద్ ఉంటాయి. సున్నితమైన ప్రదేశాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పూర్తి బందోబస్తు చేశాం."-జానకి షర్మిల, ఎస్పీవైన్ షాప్స్ ముందు రద్దీ : అధికారుల నిర్ణయంతో మందుబాబులు నిరాశకు గురయ్యారు. పండుల సమయంలో ఇలా అకస్మాత్తుగా నిర్ణయం ప్రకటించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలామంది ఈ విషయం తెలియగానే వైన్ షాప్స్ ముందు బారులు తీరారు. పండుగకు కావాల్సిన మందును ముందు తీసిపెట్టుకున్నారు. దీంతో వైన్ షాప్స్ ముందు రద్దీ కనిపించింది. పలుచోట్ల అడిగిన బ్రాండ్స్ లేవని మందు బాబులు అసంతృప్తికి లోనవడం కూడా కనిపించింది. ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో బీర్లలో కొన్ని బ్రాండ్ల స్టాక్ అయిపోయింది. వైన్ షాప్స్ వారు కూడా పండుగ కోసం ముందే సిద్ధమయ్యారు. కావల్సిన సరుకును ముందే తెప్పించుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ - ఉత్తర్వులు జారీ

**శాసనసభ / హైదరాబాద్ :** ఎస్సీ వర్గీకరణపై సిఫార్సులు చేసేందుకు ఏకసభ్య కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యతలు చేపట్టిన తర్వాత అరవై రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్‌కు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎస్సీలను, ఉపకులాలను గ్రూపులుగా వర్గీకరించి ఇప్పుడున్న రిజర్వేషన్‌ను విభజిస్తూ కమిషన్ ప్రభుత్వానికి సూచించనుంది. ఉపకులాల వారీగా ఎస్సీల వెనకబాటుతనాన్ని అధ్యయనం చేయాలని కమిషన్‌కు ప్రభుత్వం తెలిపింది. 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్‌ను కోరింది. ఆ అంశాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలి : విద్య, ఉద్యోగాల్లో ప్రాతినిధ్యంతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటును కూడా పరిశీలించాలని పేర్కొంది. ఎస్సీ వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలను సిఫార్సు చేయాలని కమిషన్‌కు ప్రభుత్వం తెలిపింది. కమిషన్‌కు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఎస్సీ అభివృద్ధి సంస్థ కమిషనర్‌ను ఆదేశించింది. కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అందచేయాలని వివిధ శాఖలకు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ నివేదిక వచ్చాకే జాబ్ నోటిఫికేషన్లు : ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత మాత్రమే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య న్యాయ కమిషన్ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేశారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణ కోసం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ఉపకులాల వారీగా ఎస్సీల వెనకబాటుతనాన్ని కమిషన్ సమగ్రంగా అధ్యయనం చేసి సిఫార్సులు చేయనుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు ఏంటంటే? : షెడ్యుల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించి కొద్ది రోజుల క్రితం అత్యంత కీలకమైన తీర్పునిచ్చింది సుప్రీంకోర్టు. 2 దశాబ్దాలుగా నలుగుతున్న వ్యాజ్యానికి ఓ ముగింపునిస్తూ వర్గీకరణకు మార్గం సుగమం



చేసింది సర్వోన్నత న్యాయస్థానం. సామాజిక స్థితిగతుల ఆధారంగా ఇచ్చిన రిజర్వేషన్ల కోటాలో ఎవరి వాటా ఎంతో నిర్ణయించే అధికారం రాష్ట్రాలకు ఉంటుందని స్పష్టం చేస్తూ తీర్పునిచ్చింది సీజేఐ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం.

# తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థులకు బిగ్ అప్‌డేట్..



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థులకు టీజీపీఎస్సీ (తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్) బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. నవంబర్ 17, 18 తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తామని చెప్పిన బోర్డు..తాజాగా షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా.. ఎగ్జామ్స్‌కు వారం రోజుల ముందు హాల్ టికెట్లను విడుదల చేస్తామని పేర్కొంది. మరోవైపు.. మోడల్ ఆన్సర్ బుక్‌లెట్లను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపింది. మొత్తం 1388 గ్రూప్-3 పోస్టులను భర్తీ చేయనుంది. ఇందుకోసం.. రాష్ట్రంలో దాదాపు 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా ఈ పోస్టులకు సంబంధించి రాత పరీక్ష తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది. గ్రూప్-3 ఉద్యోగ ప్రకటనలో భాగంగా మొదటగా 2022 డిసెంబర్ 30న 1363 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేసింది. తర్వాత.. మరో 13 పోస్టులు చేర్చారు. బీసీ గురుకుల సొసైటీలో ఖాళీగా ఉన్న 12 పోస్టులను అదనంగా చేర్చడంతో మొత్తం పోస్టుల సంఖ్య 1375కి పెరిగింది. అనంతరం నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ కార్యాలయంలో 13 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించింది. ఈ క్రమంలో.. మరోసారి 13 పోస్టులు కలపింది. దీంతో.. మొత్తం కొలువుల సంఖ్య 1388కి పెరిగాయి.


# రేవంత్ రెడ్డికి బతుకమ్మ పాట వింటే వణుకు పుడుతుంది..



**శాసనసభ / హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి ది అట్లతద్దె.. అందుకే బతుకమ్మ పాట వింటే సీఎం రేవంత్ రెడ్డికి వణుకు పుడుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ మహిళా లోకానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చినప్పుడు బీఆర్ఎస్ బాధితులకు బాసటగా నిలిచిందని తెలిపారు. సోషల్ మీడియాను, యూట్యూబ్ ఛానల్స్ ను.. ఆపగలరేమో గాని ఉద్యమాలని ఆపలేరన్నారు. దాడులు, కేసులు, నిషేదాలతో బతుకమ్మ పాటను ఆపలేరని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి ఎప్పుడు ప్రజల్లోకి రావాలో తెలుసని అన్నారు. జగదీశ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కనకదుర్గమ్మకు పూజలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జేజే నగర్‌లోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన సతీమణి సునీతా జగదీశ్‌రెడ్డి, సోదరి కట్టా రేణుకా శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నమల్లపూర్ణతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. అనంతరం కమిటీ సభ్యులను శాలువా, పట్టువస్త్రాలతో సత్కరించారు. పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# మాటలతో కాదు.. చేతలతో చూపించేది ఇందిరమ్మ ప్రభుత్వం..

**శాసనసభ / హైదరాబాద్ :** మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తుందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ



పనులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు శంకుస్థాపన చేసుకుంటున్నామన్నారు. పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్దతో పనిచేస్తుందన్నారు. విద్య, వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ప్రభుత్వపాఠశాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శపథకంతో రూ. 657 కోట్లు తో ప్రభుత్వం వచ్చిన ముడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పించిందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసిందిఏమిలేదన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10వేల 6 పోస్తులు డీఎస్సి ద్వారా ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కలిపించిందన్నారు. గత ప్రభుత్వం అనేకస్కూల్ పెట్టిందే తప్ప పక్క వసతి కలిపించడంలో విఫలమైందన్నారు. అంతర్జాతీయ స్టాఅండ్ తో ఇందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూలకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన స్కూల్ ఈ ప్రభుత్వం నిర్మాణం చేయబోతోందన్నారు. గత ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందన్నారు. ప్రభుత్వం వచ్చాక 300 కోట్ల తో అనేక కంపెనీలతో స్కిల్ డవలప్ మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కలిపించిందని తెలిపారు. మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తుందన్నారు. ప్రవేటుకు దీటుగా పేద విద్యలకు కార్పొరేట్ విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేసుందన్నారు.




## 'మహాకాళి' టైటిల్ పోస్టర్ కి భారీ రెస్పాన్స్

హనుమాన్ యొక్క పాన్-ఇండియా విజయం తర్వాత ప్రశంసలు పొందిన చిత్రనిర్మాత ప్రశాంత్ వర్మ, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCU) నుండి తన మూడవ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు.మహాకాళి అనే టైటిల్‌తో ఈ చిత్రం భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో చిత్రంగా గుర్తించబడింది. పూజ అపర్ణ దర్శకత్వం వహించారు మరియు RKD స్టూడియోస్‌లో రివాజ్ రమేష్ దుగ్గల్ ఈ సినిమని నిర్మించారు. మహంకాళి సాధికారత, విశ్వాసం మరియు స్థితిస్థాపకత యొక్క ఇతిహాస యాత్ర అని వాగ్దానం చేసింది. ఇది కాళీ దేవి యొక్క ఉగ్రమైన మరియు దయగల స్వభావం నుండి ప్రేరణ పొందింది.బెంగాల్ నేపథ్యంలో సాగే ఈ చిత్రం వివక్ష, అంతర్గత బలం మరియు ఒకరి గుర్తింపును తిరిగి పొందడం వంటి అంశాలను అన్వేషిస్తుంది. అద్భుతమైన విజువల్స్ మరియు ఎమోషనల్ గా గ్రిప్పింగ్ కథనంతో, మహాకాళి భారతీయ స్త్రీల వైవిధ్యాన్ని మరియు వారి లొంగని స్ఫూర్తిని జరుపుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చిత్రం సామాజిక నిబంధనలను సవాలు చేస్తుంది, అట్టడుగున ఉన్న మరియు తక్కువ ప్రాతినిధ్యం వహించిన వారికి స్ఫూర్తిదాయకంగా పనిచేస్తుంది. తాజాగా ఇప్పుడు ఈ సినిమా టైటిల్ పోస్టర్ 5 మిలియన్ వ్యూస్ తో టాప్ ట్రేండింగ్ లో ఉన్నట్లు సమాచారం.ఈ విషయాన్ని చిత్ర బృందం సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసి ప్రకటించింది. సాంకేతిక బృందంలో సంగీతానికి స్మరన్ సాయి, ప్రొడక్షన్ డిజైనర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల మరియు క్రియేటివ్ డైరెక్టర్‌గా స్నేహ సమీర ఉన్నారు. భారతీయ మరియు విదేశీ భాషల్లో విడుదల చేస్తున్న మహాకాళి IMAX 3Dలో విడుదల కానుంది.


## ఆలియా కొత్త సినిమా.. మహేశ్ శుభాకాంక్షలు



పేరుకే స్టార్ హీరో కానీ కొత్త సినిమా రిలీజైతే చాలు హీరో మహేశ్ బాబు చూస్తుంటాడు. కచ్చితంగా ట్వీట్ పెట్టి మూవీ ఎలా ఉందో చెప్పేస్తుంటాడు. ఈసారి అలానే రిలీజ్‌కి ముందే ఆలియా భట్ 'జిగ్రా' మూవీ టీమ్‌కి శు భాకాంక్షలు తెలియజేశాడు.బాలీవుడ్ బ్యూటీ ఆలియా ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'జిగ్రా'. బ్రదర్-సిస్టర్ సెంటిమెంట్ స్టోరీతో దీన్ని తెరకెక్కించారు. హిందీతో పాటు తెలుగులోనూ అక్టోబర్ 11నే థియేటర్లలో రిలీజ్ చేశారు.ఇదే కాదు తెలుగులో ఈసారి దసరాకు 'విశ్వం', 'మా నాన్న సూపర్ హీరో', 'జనక అయితే గనక' చిత్రాలు ప్రేక్షకుల పలకరించాయి. 'వేట్టయన్', 'మార్టిన్', 'జిగ్రా' అనే డబ్బింగ్ చిత్రాలు కూడా ఇదే పండక్కి థియేటర్లలోకి వచ్చాయి. మరి వీటిలో ఏది హిట్ అయిందో లేదో తెలియాలంటే ఈ వీకెండ్ పూర్తవ్వాల్సిందే.

## ఆకట్టుకుంటున్న 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్' ఫస్ట్‌లుక్

'డియర్ మేఘ', 'భాగ్ సాలే' వంటి డిఫరెంట్ మూవీస్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న నిర్మాణ సంస్థ వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్. అర్జున్ దాస్యన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సంస్థ ప్రస్తుతం తమ ప్రొడక్షన్ నెం.4గా 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్' చిత్రాన్ని నిర్మిస్తోంది."ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్" సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ ను వర్సటైల్ యాక్టర్ రానా దగ్గుబాటి లాంఛ్ చేశారు. టైటిల్ ఇంట్రెస్టింగ్ గా ఉంది ఆకట్టుకుందన్న రానా..మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ అందించారు."ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్" సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్ గా నూతన దర్శకుడు అశోక్ రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.



## ఒకే సంవత్సరం నాలుగు సినిమాలు.. హిట్లు లేకపోయినా కావ్య థాపర్ క్రేజే వేరు..?

సినిమా పరిశ్రమ లో కొంత మంది కి మంచి విజయాలు దక్కితే అదిరి పోయే రేంజ్ క్రేజ్ ఉన్న సినిమాలలో అవకాశాలు దక్కుతూ ఉంటాయి . మరి కొంత మంది కి మాత్రం విజయాలు లేకపోయి న తమ అందాలతో ప్రేక్షకులను కట్టి పడేస్తూ రావడంతో వరుసగా సినిమా అవకాశాలు తక్కుతాయి.అలా తెలుగు సినీ పరిశ్రమలో విజయాలు లేకపోయిన వరుస సినిమా అవకాశాలను దక్కించుకుంటూ కెరియర్ను ఫుల్ జోష్ లో ముందుకు సాగిస్తున్న బ్యూటీ లలో కావ్య దాపర్ ఒకరు. ఈ ముద్దు గుమ్మ నటించిన సినిమాలలో ఇప్పటి వరకు ఏ సినిమా కూడా భారీ విజయాన్ని బాక్స్ ఆఫీస్ దగ్గర అందుకోలేదు.కానీ ఈమె నటించిన ప్రతి సినిమాలో కూడా తన అందాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తూ రావడంతో ఈమెకు వరుస సినిమాలలో అవకాశాలు దక్కుతున్నాయి. ఇకపోతే ఈ సంవత్సరం కావ్య నటించిన నాలుగు సినిమాలు ఇప్పటి వరకు విడుదల అయ్యాయి. ఈ సంవత్సరం మొదటగా ఈ బ్యూటీ నటించిన ఊరు పేరు భైరవకోన సినిమా థియేటర్లలో విడుదల అయింది. ఈ సినిమా పర్వాలేదు అనే స్థాయి విజయాన్ని అందుకుంది.ఆ తర్వాత ఈగల్ అనే మూవీ తో ఈ బ్యూటీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులను ఏ మాత్రం ఆకట్టుకోలేదు. కొంత కాలం క్రితం కావ్య "డబల్ ఇస్మార్ట్" అని మూవీ ద్వారా ప్రేక్షకులను పలకరించింది. ఈ మూవీ కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర డిజాస్టర్ అయింది. ఇకపోతే ఈ రోజు ఈ ముద్దు గుమ్మ నటించిన విశ్వం మూవీ థియేటర్లలో విడుదల అయింది. మరి ఈ సినిమాతో ఈ ముద్దు గుమ్మకు ఏ రేంజ్ విజయం దక్కుతుంది అనే విషయం తెలియాలి అంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## బాక్సాఫీస్ వద్ద రజనీ సినిమా రచ్చ..
### 'వేట్టయన్'కు మొదటి రోజు ఎన్ని కోట్లు వచ్చాయంటే?



సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం వేట్టయన్ (ది హంటర్). జై భీమ్ మూవీతో అందరి దృష్టిని ఆకర్షించిన జ్ఞాన్ వేల్ ఈ యాక్షన్ థ్రిల్లర్ ను తెరకెక్కించారు.రజనీతో పాటు అమితాబ్ బచ్చన్, దగ్గుబాటి రానా, మంజు వారియర్, ఫహాద్ ఫాజిల్, రితికా సింగ్, దుసరా విజయన్ లాంటి స్టార్ యాక్టర్స్ ఈ మూవీలో నటించారు. దసరా కానుకగా గురువారం (అక్టోబర్ 10)న విడుదలైన వేట్టయన్ కు పాజిటివ్ టాక్ వచ్చింది. దీంతో రజనీ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. మరి వేట్టయన్ తొలిరోజు ఎంత కలెక్ట్ చేసిందో వివరాలిలా ఉన్నాయి. వేట్టయన్' చిత్రానికి తొలిరోజు భారీగానే వసూళ్లు వచ్చాయి. గురువారం ఈ మూవీకి ప్రపంచవ్యాప్తంగా రూ.70 కోట్ల వరకు వచ్చినట్లు టాక్. తమిళనాడులోనే రూ.22 కోట్లు, దేశంలో మిగిలిన చోట్లన్నీ కలిపి రూ.25 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.23 కోట్లు వచ్చాయని సమాచారం. ఇక తెలుగులో అయితే దాదాపు రూ.3 కోట్ల వసూళ్లు వచ్చినట్లు తెలుస్తోంది. కాగా బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ 'వెట్టయన్' చిత్రంలో ప్రధాన పాత్రలో మెరిశారు. అయితే అమితాబ్ నటించినా బాలీవుడ్ లో ఈ మూవీపై పెద్దగా బజ్ క్రియేట్ అవ్వలేదు. దీంతో వేట్టయన్ కు సాధారణ వసూళ్లు మాత్రమే వచ్చాయి.అయితే ఇప్పుడు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. దసరాతో పాటు వీకెండ్ కలిసొచ్చింది కాబట్టి రజనీ కాంత్ వసూళ్లు మరింత పెరగవచ్చని సమాచారం. కాగా చాలా ఏళ్ల తర్వాత అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ 'వెట్టయాన్' తో మళ్లీ కలిశారు. కాగా వేట్టయన్ కు అనిరుధ్ స్వరాలు సమకూర్చారు. లో బీజీఎమ్ అదిరిపోయిందని రివ్యూలు వస్తున్నాయి. ఇక రిలీజ్ కు ముందే మనసిలాయో పాట సెన్సేషన్ అయ్యింది. యూట్యూబ్ లో రికార్డులు కొల్లగొడుతోంది.

## దాండియా ఆడిన టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్.. వీడియో వైరల్



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ మెకానిక్ రాకీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తర్వాత మరో మాస్ యాక్షన్ మూవీతో అభిమానులను అలరించనున్నారు.ఈ సినిమాను రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో గుంటూరు కారం ఫేమ్ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీ దీపావళి సందర్భంగా థియేటర్లలో సందడి చేయనుంది.తాజాగా విశ్వక్ సేన్ దసరా పండుగను ఎంజాయ్ చేస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా గుజరాతీ స్టైల్లో దాండియా ఆడుతూ కనిపించారు. తన సిస్టర్‌తో కలిసి విశ్వక్ సేన్ దాండియా ఆడారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇది చూసిన ఫ్యాన్స్ తమ అభిమాన హీరోపై క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## ఒక్క హీరో కూడా ఎన్టీఆర్‌కు 'ఆ విషయం' చెప్పలేదు



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా నటించిన చిత్రం దేవర. పాన్ ఇండియా సినిమాగా విడుదలైన ఈ చిత్రం రూ.500 కోట్లగ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. ఈ సినిమాను కొరటాల శివ దర్శకత్వంలో రూ.300 కోట్ల బడ్జెట్ తో నందమూరి కల్యాణ్ రామ్, కొసరాజు హరికృష్ణ, మిక్కిలినేని సుధాకర్ సంయుక్తంగా నిర్మించారు.మొదటిరోజే రూ.172 కోట్ల వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా దుమ్మురేపింది. కొరటాల శివ గత చిత్రం ఆచార్య అట్టర్ ఫ్లాప్ అయిన తర్వాత ఒక్క హీరో కూడా అతనితో సినిమా చేయడానికి ముందుకు రాలేదు. అల్లు అర్జున్ తో అనుకున్న సినిమా పట్టాలెక్కకుండానే ఆగిపోయింది.కొరటాలకు అండగా తారక్ అటువంటి సమయంలో ఎన్టీఆర్ కొరటాలకు అండగా నిలబడడంతో దేవరను తెరకెక్కించారు. రెండో భాగం గురించి ఇటీవలే కొన్ని విషయాలను కొరటాల పంచుకున్నారు. నటనా? నిజమా? అగ్ర కథానాయకులుగా ఉన్న పవన్ కల్యాణ్, ప్రభాస్, అల్లు అర్జున్, రామ్ చరణ్, చిరంజీవి, నాగార్జున, వెంకటేష్, నాని, విజయ్ దేవరకొండ, రవితేజ తదితర హీరోలెవరూ కనీసం చిన్న ట్వీట్ కూడా ఎందుకు చేయలేదా? అని అభిమానులు ప్రశ్నించుకుంటున్నారు. అందుకు కారణాలేంటనేది తెలియాలి. పరిశ్రమలో హీరోలంతా బయటకు బాగున్నట్లు కనిపిస్తుంటారు. అది నటనా? లేదంటే నిజమా? అనేది అభిమానులకు అర్థం కావడంలేదు. నిజమే అయితే వారంతా శుభాకాంక్షలు తెలియజేసి ఉండాలి. అలా చేయలేదు అంటే మన తెలుగు హీరోలంతా బయటకు ఒకలా, లోపల మరోలా ఉంటారని అర్థమవుతోంది.



## పాకిస్థాన్ సెలక్షన్ కమిటీలోకి మాజీ అంపైర్ అలీం దార్..!



ముల్తాన్ ఓటమితో పాకిస్థాన్ క్రికెట్ ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయి. సెలక్షన్ కమిటీలోకి పాకిస్థాన్ మాజీ అంపైర్ అలీం దార్‌ను తీసుకున్నారు.ఈ నిర్ణయం పలువురు విశ్లేషకులను ఆశ్చర్యపరుస్తోంది. మాజీ ఆటగాళ్లు ఆఖిబ్ జావెద్, అజర్ అలీ, అనలిస్ట్ హసన్ చీమాకు కూడా దీనిలో స్థానం కల్పించారు. ఇప్పటికే కమిటీలో అసద్ షఫీక్ ఉండగా.. కొన్నాళ్ల క్రితమే దీని నుంచి మహమూద్ యూసఫ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.ఈ కొత్త కమిటీలో ప్రతి ఒక్క సభ్యుడికి ఓటింగ్ హక్కులు ఉంటాయని పీసీబీ ప్రకటించింది. ఇక హెడ్ కోచ్ కిరెస్టన్, జాసన్ గిలిస్పీలకు స్థానం ఉంటుందో లేదో మాత్రం వెల్లడించలేదు. ఇక అలీమ్ దార్ ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్, అంపైరింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.తాజాగా ముల్తాన్ టెస్టులో పాకిస్థాన్‌కు ఓటమి ఎదురైంది. ఈసారి 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలోనే నిలిచిపోయేంత చెత్త రికార్డును సొంతం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో 500కి పైగా పరుగులు చేసిన జట్టు 'ఇన్నింగ్స్ తేడా'తో ఓడిపోవడం టెస్టు చరిత్రలో ఇదే తొలిసారి. ఇంగ్లండ్‌తోనే 2022లో జరిగిన మ్యాచ్‌లోనూ పాకిస్థాన్ 74 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

## 'టాలెంట్' అతడికి దేవుడిచ్చిన ఓ గొప్ప బహుమతి: ధోనీ




భారత క్రికెట్ చరిత్రలోనే అంతర్జాతీయ వన్డేల్లో ఏకంగా మూడు డబుల్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించాడు కెప్టెన్ రోహిత్ శర్మ. 2007లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రోహిత్..మొదటి మూడు మ్యాచ్‌ల్లో మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసేవాడు. ఆ తర్వాత అతడి నాలుగో వన్డే మ్యాచ్ నుంచి జట్టులో ఓపెనర్‌గా ఆడిన మొదటి మ్యాచ్‌లోనే 93 బంతుల్లో 83 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రోహిత్ దూకుడు ప్రదర్శనతో భారత జట్టు 48 ఓవర్లలోనే 258 పరుగులు చేసి 3-1 తేడాతో సిరీస్‌ని దక్కించుకుంది. అయితే తాజాగా ఈ మ్యాచ్‌లో రోహిత్ ఆటతీరుని గుర్తు చేసుకున్నాడు టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ. రోహిత్ శర్మకు టాలెంట్ దేవుడిచ్చిన బహుమతి అంటూ కొనియాడాడు.'రోహిత్ శర్మ అద్భుతంగా ఆడగలడు. అతడి ఆటతీరుకి నేను చాలా సంతోషిస్తున్నాను. అతడికి టాలెంట్ దేవుడిచ్చిన బహుమానం. ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం రోహిత్‌కి చాలా అవసరం. జట్టులో గొప్ప స్థాయికి చేరుకోవడానికి ఇలాంటి ప్రదర్శన ఆత్మవిశ్వాసాన్నిస్తుంది. వ్యక్తిగతంగా అతడు ఆడే విధానానికి నేను చాలా ఆనందంగా ఉన్నాను. అప్పుడు రోహిత్, మనోజ్ తివారిలు జట్టులో ఓపెనర్లుగా ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కచ్చితంగా దూకుడుగా ఆడేవాళ్లు ఉండాలనుకున్నాం. మనోజ్ అలాంటి ప్రదర్శన చేయలేదు. కాబట్టి రోహిత్ దాన్ని సవాలుగా తీసుకున్నాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఓపెనర్‌గా మంచి ప్రదర్శనలు ఇస్తున్నాడు' అంటూ ధోనీ రోహిత్‌ను ప్రశంసించాడు. కాగా రోహిత్ 265 వన్డే మ్యాచ్‌ల్లో 10,866 పరుగులు చేశాడు.ఇదిలా ఉండగా, హిట్‌మ్యాన్ తన 16ఏళ్ల కెరీర్‌లో ఎన్నో రికార్డులు నమోదు చేశాడు. వన్డే చరిత్రలో మూడు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు రోహిత్. 2014లో శ్రీలంకతో జరిగిన వన్డేలో అత్యధిక స్కోర్(264) చేసి రికార్డు సృష్టించాడు. 2019 వన్డే ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో ఐదు సెంచరీలు సహా అత్యధిక సెంచరీలు(7) సాధించాడు. 241 ఇన్నింగ్స్‌లోనే 10వేల పరుగుల మార్క్‌ని అందుకున్న రెండో ఆటగాడిగా నిలిచాడు రోహిత్. కాగా నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్ట్‌కు రోహిత్ అందుబాటులో ఉండకపోవచ్చనే వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే.

## రంజీ సంబరానికి రంగం సిద్ధం - ఈసారి కొంచెం కొత్తగా!



రంజీ ట్రోఫీ 2024- 25 సీజన్‌కు రంగం సిద్ధమైంది. అక్టోబర్ 11న ఈ టోర్నీ ప్రారంభం కానుంది. రంజీ ట్రోఫీ 2024- 25 సీజన్‌కు సమయం ఆసన్నమైంది. ఈ ప్రతిష్ఠాత్మకమైన డొమెస్టిక్ టోర్నీకి శుక్రవారం (అక్టోబర్ 11) రంజీ ట్రోఫీకి తెరలేవనుంది. తొలిరోజు హైదరాబాద్ జట్టు గుజరాత్‌తో తలపడనుంది. యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ నేతృత్వంలో సత్తా చాటేందుకు హైదరాబాద్ సిద్ధమైంది. అటు తిలక్ కూడా ఈ సీజన్‌లో తనదైన మార్క్ వేయాలని భావిస్తున్నాడు. మరోవైపు ఆంధ్ర జట్టు విదర్భతో పోటీ పడనుంది. ఈ మ్యాచ్ నాగ్‌పూర్ వేదికగా జరగనుంది. స్టార్ ప్లేయర్లు హనుమ విహారి, వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ టీమ్ఇండియాలో రీ ఎంట్రీ కోసం కష్టపడనున్నారు.కాస్త కొత్తగా: గత సీజన్లలో రంజీ టోర్నమెంట్ ఒకే దశలోనే జరిగేది. అయితే ఈ సారి రంజీ ట్రోఫీని రెండు దశల్లో నిర్వహించనున్నారు. అక్టోబర్ 11 నుంచి నవంబర్ 13 మధ్య తొలి దశ, ఫిబ్రవరి 26 నుంచి మార్చి 2 వరకు రెండో దశ జరగనుంది.కాగా, 2024 రంజీ సీజన్‌లో ముంబయి విజేతగా నిలిచింది. దీంతో 42వ సారి టైటిల్ దక్కించుకుంది. ఈ క్రమంలో ఇప్పటివరకు అత్యధిక (42)సార్లు రంజీ ట్రోఫీని కైవసం చేసుకున్న జట్టుగా ముంబయి రికార్డు కొట్టింది.

01_Layout 1 10/12/2024 5:01 AM Page 1





తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

# జిల్లా అనుబంధం

|| శనివారం 12 అక్టోబర్ - 2024 || పేజీలు : 4








## అంతర్జాతీయ ప్రమాణాలతో ‘యంగ్ ఇండియా విద్యాసంస్థలు’



**మంథని, శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రపంచ మేటి విద్యార్థులను తయారుచేసేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండి యా విద్యా సంస్థలను తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్ర మలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ, కలెక్టర్ కోయ శ్రీహర్షలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు మంథని మండలంలోని అడవిసోమనపల్లి గ్రామం లో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేశారు.

మిగతా 3లో

## 7 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లే వాళ్లం ఆ పరిస్థితి నేటి తరానికి రావొద్దనే సమీకృత గురుకులాలు

3లో



శాసనసభ

శనివారం 12 అక్టోబర్ - 2024

# రతన్ టాటా చిత్రపటానికి నివాళులు

## - ఆదిభట్ల,మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి నిరంజన్ రెడ్డి



**ఆదిబట్ల, అక్టోబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని , టాటా కంపెనీలతోనే ఆదిబట్ల దశ మారిందని ఆదిభట్ల మున్సిపల్ చైర్పర్సన్ మరి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలు రతన్ టాటాకు ఎప్పుడు రుణపడి ఉంటారాణి అన్నారు. ఆయన మరణ వార్తవిని దేశం యావత్ దిగ్భ్రాంతికి గురయ్యారని మున్సి పల్ చైర్మన్ మర్రి నిరణజన్ రెడ్డి అన్నారు. ఆదిభట్ల టిసిఎస్ దగ్గర ఆయన చిత్రపటానికి సీఐ రాఘువేందర్ రెడ్డితో కలిసి పూ టాటా చిత్రపటానికి లమాల వేసి ఘన నివాళులు అర్పించారు. త్వరలో మున్సిపల్ పరిధిలో టాటా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. పారిశ్రామికవేత్త రతన్ టాటా దేశానికి గొప్ప సేవ చేశారని, అత్యధిక సాంకేతిక పరిజ్ఞానం లో టాటా చేసిన ఘనత దేశం మరవలేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిసన్నిధి ట్రస్ట్ చైర్మన్

## మంచికంటి ధనుంజయ జన్మదిన వేడుకలు





**చింతపల్లి అక్టోబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి సాయిబాబా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి ధనుంజయ జన్మదిన వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా సాయి సన్నిధిలో జరిగాయి.సాయి నాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులు ,బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో కేక్ కట్ చేసి తన జన్మదినం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంచి కంటి ధనుంజయ మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. గోవులను పరిరక్షించేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశానని, హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా గోశాలలో 400 గోవులను సంరక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి వురె కృష్ణయ్య, గోశాల ఇంచార్జి కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ల శ్రీనివాస్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఆర్.ఎస్.ఎస్.

# వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంది

**చండూరు అక్టోబర్ 11(శాసనసభ న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం వ్యవస్థాపక దినోత్సవం & విజయదశమి ఉత్సవాలను శుక్రవారం చండూరు మండల కేంద్రంలో నిర్వహించారు. పట్టణమంతటా పాద సంచనాలు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో స్వయంసేవకులు గుమికూడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయం సేవకులు సత్యం జీ, బూషయ్య హాజరయ్యారు. యూనిఫామ్ ధరించి స్వయం సేవకులు కాషాయ జండాలతో కవాతు చేశారు. తరువాత పాఠశాల మైదానంలో స్వయం సేవకులు యోగాసనాల వంటి భౌతిక ప్రదర్శనను ప్రదర్శించారు. రాష్ట్రీయ స్వయం సేవకులు తన ప్రసంగంలో బలమైన దేశాన్ని నిర్మించడానికి ఆరోగ్యమైన సంస్కృతి మరియు మనస్తత్వం యొక్క ఆవశ్యకతను చెప్పారు. తన ప్రసంగంలో దేశానికి అంకితభావం సేవ యొక్క లోతైన భావాన్ని కలిగి సామాజిక క్రమశిక్షణ, నిబద్ధత వంటి లక్షణాలను పెంపొందించడం వలన ప్రపంచంలోనే అతిపెద్ద



జాతీయవాద స్వచ్ఛంద సంస్థ అవతరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన యువకున్ని అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చండూరు అక్టోబర్ 11(శాసనసభ న్యూస్):** మెడికల్ సీట్ సాధించిన యశ్వంత్ సాయిని అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో మెడిసిన్ సీటు సాధించిన మండల పరిధిలోని నెర్మట గ్రామానికి చెందిన యశ్వంత్ సాయిని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభినందించి సన్మానించారు. డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైందని, మంచి ఉత్తీర్ణత కనబరిచి సమాజ సేవ చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్బానబోయిన లింగయ్య యాదవ్, రావుల రమేష్,నాగిళ్ళ శంకర్, తదితరులు పాల్గొన్నారు.





# ఇర్గి కుటుంబికులు ఇర్గి గణేష్ ను ఘనంగా సన్మానించారు



**చండూర్ అక్టోబర్ 11 (శాసనసభ న్యూస్):** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడి పేట గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఇర్గి ముత్తమ్మ & యల్లయ్య ల పెద్ద కుమారుడు ఇర్గి గణేష్ కు హైకోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉద్యోగం వచ్చినందుకు ఇర్గి కుటుంబికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇర్గి రామన్న, వెంకటేశం, చరణ్, రామకృష్ణ,కుమార్, లింగుస్వామి, శంకర్, రాజు, రాజు,శివ, వెంకటేష్, ఇర్గి కుటుంబికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిసన్నిధి ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ జన్మదిన వేడుకలు





చింతపల్లి అక్టోబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి : చింతపల్లి సాయిబాబా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి ధనుంజయ జన్మదిన వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా సాయి సన్నిధిలో జరిగాయి.సాయి నాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులు ,బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో కేక్ కట్ చేసి తన జన్మదినం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంచి కంటి ధనుంజయ మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. గోవులను పరిరక్షించేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశానని, హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా గోశాలలో 400 గోవులను సంరక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి వురె కృష్ణయ్య, గోశాల ఇంచార్జి కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ల శ్రీనివాస్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు మండలంలో బి.జె.పి. సభ్యత్వం నమోదు కార్యక్రమం





చండూర్ అక్టోబర్ 11 (శాసనసభ న్యూస్) : శుక్రవారం రోజు మునుగోడు మండల కేంద్రంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, శక్తి కేంద్రం ఇన్చార్జి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, జిల్లా నాయకులు పందుల నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, కర్నాటి శేఖర్, దళిత మోర్చామండల అధ్యక్షులు పందుల యాదయ్య, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్, యాదవ్, బూత్ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు, వేముల శ్రీరంగం, నవీన్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం 40 వేల కోట్ల బిల్లులు బకాయి పెట్టింది



హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి : గత బీఆర్ఎస్ ప్రభుత్వం 40 వేల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టిందని, అందకే ఈ రోజు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని యాదవులపల్లిలో సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా, వైద్యం, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేనాటిని ఇక్కడ అన్ని హంగులు, వసతులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనాలను ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న 28 యంగ్ ఇండియా ఇంటిగ్రేడ్ గురుకుల పాఠశాలలకు ప్రభుత్వం ఐదు వేల కోట్లు కేటాయించిందన్నారు.కేసీఆర్ బిడ్డ కవితకు, బంధువు వినోద్‌కుమార్‌కు మాత్రం పదవి ఊడిపోయి ఆరు నెలలు గడవక ముందే పదవులిచ్చిన గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని ప్రశ్నించారు. 1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలలను తీర్చి దిద్దామన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులు ఉండాలని అవసరం మేర డిప్యుటేషన్లు ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కొన్నిచోట్ల సాంకేతిక సమస్యలతో కొందరు రైతులకు రుణమాఫీ వర్తించలేదని తెలిపారు.రెండు లక్షలకు పైన రుణం తీసుకున్న రైతులు అదనపు మొత్తాన్ని చెల్లించిన అనంతరం రుణమాఫీ అవుతుందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ రావడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారన్నారు. వచ్చే జూన్‌లో అకాడమిక్ ఇయర్ ప్రారంభించేలా ఈ ఇంటిగ్రేడెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వేగంగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ విజయ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు శ్రీగిరి రంగారావు, ఎస్ఎల్ గౌడ్ పాల్గొన్నారు.

# సంగారెడ్డి కిడ్నాప్ కేసు సుఖాంతం.. తల్లిదండ్రుల వద్దకు చేరిన చిన్నారి..



సంగారెడ్డి శాసనసభ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అక్టోబరు 9న అపహరణకు గురైన చిన్నారి కిడ్నాప్ కేసును పోలీసులు ఛేదించారు. మానూరు మండలం దూదిగొండకు చెందిన నసీమా అనే గర్భిణీ డెలివరీ నిమిత్తం మంగళవారం రాత్రి జిల్లా ఆస్పత్రిలో చేరింది.ఆమె పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అయితే కాన్పు సమయంలో గది బయట అనుమానాస్పదంగా తిరిగిన ముగ్గురు మహిళలు.. అనంతరం చిన్నారిని ఎత్తికెళ్లిపోయారు. దీంతో బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకున్నారు. గాలింపు చర్యలు చేపట్టిన 30గంటల్లోనే నిందితులను అరెస్టు చేశారు.కిడ్నాప్ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే జిల్లా ఆస్పత్రికి చేరుకున్నారు. స్థానికులు, చిన్నారి తల్లిదండ్రుల సమాచారం మేరకు వెంటనే సీసీ కెమెరాలు పరిశీలించారు. ముగ్గురు మహిళలు అనుమానాస్పదంగా వ్యవహరించినట్లు గుర్తించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా 12బృందాలుగా ఏర్పడి వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితురాళ్లు హైదరాబాద్ బోరబండ ప్రాంతానికి చెందిన మహిళలుగా దర్యాప్తులో తేలింది. రుక్సాన, జవేరియా, ఫాతిమా అనే మహిళలు చిన్నారిని కిడ్నాప్ చేసినట్లు సంగారెడ్డి పోలీసులు గుర్తించారు. వెంటనే హైదరాబాద్‌కు చేరుకుని ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు.అనంతరం చిన్నారిని సురక్షితంగా కాపాడి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. రుక్సానాకు ఆడపిల్లలు లేకపోవడంతో ఓ ఆడపిల్లను పెంచుకోవాలనే కోరిక ఉందేదని పోలీసులు తెలిపారు. ఈ మేరకు తన స్నేహితురాళ్లతో పక్కా పథకం వేసి సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్నారిని కిడ్నాప్ చేసినట్లు విచారణలో వెల్లడైందని చెప్పారు. ముగ్గురు మహిళలూ నేరం చేసినట్లు విచారణలో ఒప్పుకున్నారని వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రసవానికి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. అయితే కుమార్తె తల్లిదండ్రుల వద్దకు చేరడంతో వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. తమ చిన్నారిని సురక్షితంగా తీసుకురావడంపై పోలీసులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# 7 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లే వాళ్లం
# ఆ పరిస్థితి నేటి తరానికి రావొద్దనే సమీకృత గురుకులాలు



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : చిన్నతనంలో తన స్వగ్రామమైన లక్ష్మీపురం నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి చదువుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నిత్యం వాగులు, వంకలు, గుట్టలు దాటుకుంటూ వెళ్లే వాడినని గుర్తు చేసుకున్నారు. "మా అమ్మ నాకు స్నానం చేయించి, బట్టలు వేసి, తల దువ్వి పాఠశాలకు పంపించి.. తిరిగి వచ్చే వరకు నా బిడ్డ ఎట్ల వస్తాడో, ఏమైన ప్రమాదాలు జరుగుతాయో? ఏమో? అని ఆందోళన చెందేది" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనలాగే సీఎం రేవంత్‌రెడ్డి కూడా తన స్వగ్రామంలో సౌకర్యాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితి నేటి తరం విద్యార్థులకు రాకూడదనే ఒకే సారి 28 సమీకృత గురుకులాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురం పరిధిలో నిర్మించనున్న సమీకృత గురుకుల భవనాలకు భట్టి విక్రమార్క భూమిపూజ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికల్లా సమీకృత గురుకులాల్లో తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ యువతను నంబర్-1 స్థానంలో నిలబెట్టాలన్న లక్ష్యంతో ఒకే రోజు 28 సమీకృతగురుకులాలకు శంకుస్థాపనలు చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జింకలతండాలో సమీకృత గురుకుల భవనానికి శంకుస్థాపన చేసి, ఆయన మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులున్నా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకుని.. తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు. విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్లులో సమీకృత గురుకుల భవానినికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 28 పాఠశాలల భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే విధంగా సమీకృత గురుకుల పాఠశాలలు ఉంటాయన్నారు. పదేళ్ల పాలనలో రూ.7లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్‌ను ప్రజలు ఇకపై నమ్మరని, ఆ కుటుంబానికి అధికారం కల్లేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండలో సమీకృత గురుకులానికి శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేల పిల్లలతో సమానంగా పేద పిల్లలకు ఈ స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తామని ప్రకటించారు. ములుగులో త్వరలో ఐటీ కంపెనీ ఏర్పాటు కానుందని మంత్రి ధనసరి సీతక్క తెలిపారు. ములుగు జిల్లాలోని ఇంచర్ల వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు ఆమె శంకుస్థాపన చేశారు. కుల, మత, వర్గ తేడా లేకుండా ఈ గురుకులాల ద్వారా ఉచిత విద్యను అందిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లి జిల్లా అడవిసోమన్‌పల్లిలో గురుకులానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ స్కూళ్లలో 4 నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన జరుగుతుందన్నారు. కాగా, కొడంగల్‌లో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సమీకృత గురుకులానికి శంకుస్థాపన చేశారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా విద్యాసంస్థలు'



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి గ్యారెంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకు సబ్సిడీ సిలిండర్ అమలు చేశామన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం వచ్చేనెల నుంచి ప్రారంభిస్తామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా, బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినెట్ సహచరులు ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం విద్యకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల కింద ప్రభుత్వం మొదటి విడతలో 28 పాఠశాలలను మంజూరు చేసిందని, మానేరు నది ఒడ్డున ఉన్న అడవి సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థ రావడం చాలా సంతోషంగా ఉ ందన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసి డీఎస్సీ నియామకం అంశాన్ని రికార్డు సమయంలో ప్రజా ప్రభుత్వం పూర్తి చేసి, ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా 11 వేలకు పైగా నూతన టీచర్లను నియమించడం జరిగిందని, ఇదే గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ అనే యువకుడికి ఎస్జీటీ ఉద్యోగం లభించిందన్నారు. గడిచిన 10 ఏళ్లలో పెండింగ్ ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేశామని, విద్యాశాఖ మెరుగు పరిచేందుకు కమిషన్ ఏర్పాటుచేశామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, అన్ని వసతులతో కుల, మత భేదాలు లేకుం డా విద్యార్థులకు విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థను మంజూరు చేస్తుందని, 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వంటి అన్ని వర్గాల విద్యార్దులు ఒకే ప్రాంగణంలో చదివేలా ఈ విద్యా సంస్థ ఉంటుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన అందుతుందని, విద్యార్థుల సౌకర్యం కోసం తరగతి గదులలో డిజిటల్ స్మార్ట్ బోర్డు, కంప్యూటర్ ల్యాబ్, 5వేలకు పైగా పుస్తకాలతో కూడుకున్న గ్రంథాలయం మొదలగు అత్యాధునిక సౌకర్యాలతో 25 ఎకరాల విస్తీర్ణంలో విద్యాసంస్థ నిర్మాణం ఉ ంటుందన్నారు. క్రీడలను ప్రొత్సహించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల్లో క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, టెన్నిస్ మొదలగు క్రీడలు ఆడేందుకు అవ సరమైన గ్రౌండ్, ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగు తుందన్నారు. వచ్చే సంవత్సరం దసరా నాటికి ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణం పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకొని వస్తామన్నారు. అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట అంతర్జాతీయ స్థాయి విద్య అందుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల్లో 2500 మందికి పైగా విద్యార్థుల చదువుకుంటారని, వీరికి 120 మంది టీచర్లను కేటాయించడం జరుగుతుందన్నారు. మన రాష్ట్ర భవిష్యత్తు పిల్లలని, అటువంటి పిల్లల కోసం సమీకృత విద్యాలయాలు నిర్మించడం సంతో షకరమన్నారు. ఆలయాల్లో మంత్రి పూజలుస్థానిక శ్రీమహాలక్ష్మి, శ్రీలలితా అమ్మవారి దేవాలయాల్లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబును పలువురు ఘనంగా సన్మానించారు.

# తెల్లబోతున్న పత్తి రైతులు



చండూరు అక్టోబర్ 11(శాసనసభ న్యూస్):పత్తికి సరైన ధర దక్కక రైతులు దిగులు చెందుతున్నారు. ఏట పెట్టుబడి భారం, సాగు ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో సరిగా వర్షాలు పడక, కాలం కలిసి రాక దిగుబడి అంతంత మాత్రంగానే ఉంది. వచ్చిన ఆ కొద్దిపాటి పంటను తీసుకుందామంటే వరుసగా కురుస్తున్న వర్షాలతో పత్తి తడిసి చేనులోనే మొలకలు వస్తున్నాయి. క్వింటాలు పత్తికి మొదట 7000-8000 రూపాయలు ఉండగా ప్రస్తుతం 5000 - 6000 రూపాయలు పరిమితమైంది.

# ఆర్‌ఆర్‌ఆర్ అలైనమెంట్‌ను మార్చాలి
# కేంద్ర మంత్రి కిషనరెడ్డి కోరిన భూ నిర్వాసితులు



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రాంతం నుంచి వెళుతున్న ఆర్‌ఆర్‌ఆర్ అలైనమెంట్‌ను మార్చాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషనరెడ్డిని భూనిర్వాసితులు కోరారు. హైదరాబాద్‌లో శుక్రవారం కేంద్రమంత్రి కిషనరెడ్డిని భూ నిర్వాసితులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఓఆర్‌ఆర్ నుంచి 40 కిలోమీటర్ల దూరం నుంచి నిర్మించవలసిన ఆర్‌ఆర్‌ఆర్‌ను 28 కిలోమీటర్ల పరిధి నుంచి ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పీఏసీఎస్ చైర్మన చింతల దామోధర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ మెంబరు బూరుగు కృష్ణారెడ్డి ఉన్నారు.

# ఉప్పల్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు




హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 12న (శనివారం) భారత్- బంగ్లాదేశ్‌ల మధ్య టీ-20 క్రికెట్ మ్యాచ్ జరుగనున్న నేపథ్యంలో ఉప్పల్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. మ్యాచ్ జరిగే సమయాల్లో ఉప్పల్ స్టేడియంవైపు భారీ వాహనాలను అనుమతించరు వరంగల్ నుంచి ఉప్పల్ వైపు వచ్చే భారీ వాహనాలు చెంగిచర్ల ఎక్స్‌రోడ్డు, చర్లపల్లి ఐఓసీ కేంద్రం, ఎన్ఎఫ్‌సీ మీదుగా తమ గమ్యాలను చేరుకోవాలి. ఉప్పల్ ఏషియన్ థియేటర్ ఎదురుగా భగాయత్ రోడ్డు నుంచి నాగోల్ బ్రిడ్జి మీదుగా వెళ్లాలి. ఎల్‌బీనగర్ నుంచి ఉప్పల్ వచ్చే వాహనాలు నాగోల్ మెట్రోస్టేషన్, ఉప్పల్ భగాయత్ నుంచి ఏషియన్ థియేటర్ మీదుగా బోడుప్పల్ చేరుకోవాలి. సికింద్రాబాద్ నుంచి ఉప్పల్ వైపు వచ్చే వాహనాలు హబ్సిగూడ చౌరస్తా నుంచి నాచారం పారిశ్రామిక వాడ ద్వార చెంగిచర్ల మీదుగా వరంగల్ వైపు వెళ్లాల్సి ఉంటుంది.